# నిరాలంబోపనిషత్తు

– డా. పైడిపాటి వేంకటా చలపతి

**ఉపోద్ఘాతము :**

ఆలంబన = ఆధారపడి ఉండడం. ఆలంబన లేకపోవడం = నిరాలంబము. ఎక్కడ భావముల యొక్క ఆలంబన ఉండదో, జ్ఞానవిజ్ఞానపూర్వకమైన జ్ఞానము మాత్రమే ఆలంబనగా మిగిలి ఉంటుందో అట్టి నిరాలంబతత్త్వాన్ని తెలుపనదే నిరాలంబోపనిషత్.

ఓంకారస్వరూపుడు, సర్వాంతర్యామి, జగద్గురువు అయిన శ్రీహరికి నమస్కరిస్తున్న అని శ్రీమన్నారాయణ నమస్కారాన్ని తెలిపి, తరువాత ఓంకార అక్షరస్వరూపుడు, జగద్గురువు, సత్ – చిత్ – ఆనందములుగా మూర్తీభవించువాడు, ఏ ఆలంబన అవసరము లేనివాడు అయిన శివునకు నమస్కరిస్తున్న అని ఈ ఉపనిషత్ శివ–కేశవుల నమస్కారరూపాత్మకమైన మంగళముతో ప్రారంభింపబడుతుంది.

**నిరాలంబం సమాశ్రిత్య సాలంబం విజహాతి యః** అని ఎవరైతే అన్ని ఆలంబనలను అధిగమించి నిరాలంబమైన శివతత్త్వమును ఆశ్రయిస్తారో **స సన్న్యాసీ చ యోగీ చ** – వారే యోగి, సన్న్యాసి అయ్యి కైవల్యపదాన్ని పొందుతారు. జీవుల అజ్ఞానమును తొలగించు ఋషివాక్యముల బోధసారాన్ని, అశంక్యముని మహావాక్యముల తత్త్వాన్ని ఈ ఉపనిషత్తు తెలియజేస్తున్నది.

తపోధ్యాననిష్ఠులైన శిష్యులు తమ గురువైన అశంక్యమునీంద్రుల వారిని దర్శించి సన్న్యాసము ఆశ్రయించడమా, యోగులమై కర్మవిధులను ఆశ్రయించడమా, కైవల్యసిద్ధికి మార్గాన్ని ఉపదేశించమని, ఏ ఏ ప్రశ్నలకు సమాధానము తెలియుట చేత తత్త్వశాస్త్రహృదయము స్పష్టమై జీవుడు సంసారము నుండి విముక్తిని పొందగలడో తెలియజేయమని  అశంక్యమునిని కొన్ని ప్రశ్నలు అడుగుతున్నారు.

**శిష్యుల ప్రశ్నలు** – 1. బ్రహ్మము అనగా ఏమి ? 2. ఈశ్వరుడు ఎవరు ? 3) జీవుడు ఎవరు ? 4) ప్రకృతి ఏది ? 5. పరమాత్మ ఎవరు ? 6. బ్రహ్మ, విష్ణు, రుద్రులు ఎవరై ఉన్నారు ? 7. ఇంద్రుడు, యముడు, సూర్యుడు, చంద్రుడు ఎవరు ? 8. సురులు, అసురులు ఎవరు ? 9. పిశాచులు, మనుష్యులు, స్త్రీలు, పశువులు ఎవరు ? 10. స్థావరము ఏది ? 11. బ్రాహ్మణులు ఎవరు ? 12. జాతి అనగా ఏది ? 13. కర్మ, అకర్మ అనగా ఏమి ? 14. జ్ఞానము, అజ్ఞానము అనగా ఏమి ? 15. సుఖము, దుఃఖము ఏది ? 16. స్వర్గము, నరకము ఏది ? 17. బంధము, మోక్షము అనగా ఏది ? 18. ఎవరిని ఉపాసించాలి ? 19. శిష్యుడు ఎవరు ? 20. విద్వాంసుడు ఎవరు ? 21. మూఢుడు ఎవరు ? 22. ఆసురత్వము అనగా ఏమి ? 23. తపస్సు అనగా ఏమి ? 24. పరమపదము అని దేనిని అంటాము ? 25. గ్రహించవలసినది ఏది ? 26. గ్రహించకూడనిది ఏది ? 27. సన్న్యాసి అనగా ఎవరు ? ఇవన్నీ బ్రహ్మము గురించిన విజ్ఞానం దృష్ట్యా తెలుపమని కోరారు.

ఈ ప్రశ్నలకు గురుముఖతః సమాధానాన్ని పొందడమే అధ్యాత్మశాస్త్రపఠనమని అశంక్యమునుల వారు తెలుపుతూ – మహత్తు, అహంకారము, పంచమహాభూతములు ఒకటిగా కలసి బ్రహ్మాండరూపంగా కనిపిస్తాయి. ఆద్వితీయుడు, సర్వ ఉపాధి వినిర్ముక్తుడు, సర్వశక్తిమంతుడు, పరమశుద్ధుడు, శాంతస్వరూపుడు అయినది బ్రహ్మము.

స్వకీయశక్తిరూపమైన బ్రహ్మము ప్రకృతిని కల్పించుకొని, లోకాలను సృజించి, ఆ లోకములకు తానే అంతర్యామియై ఉండి, అంతర్యామిత్వము, బహిర్యామిత్వము, బుద్ధితత్త్వమును కలిపిన ఈశ్వరుడు. స్థూలదేహమే నేను అన్న స్థూలదేహాభిమాని అయి జీవుడు. అలాగే అనేక జీవజాతులలో జన్మించి, ఎప్పటికప్పుడు తాను ఆ జాతివాడిని

అనుకొను బహుజీవుడు. బ్రహ్మము యొక్క సాకారరూపమైన నానా విచిత్ర జగన్నిర్మాణసామర్థ్యము గల బుద్ధిప్రకాశకరూప బ్రాహ్మీ శక్తియే ప్రకృతి అన్ విషయాలను ఇందులో తెలియజేశారు.

ఉపాధులదేహ దేహాంతరములకు ప్రారంభమునకు ముందే వాటి ఉత్పత్తి స్థానమై ఉన్న స్వస్వరూపమేపరమాత్మ అయిన పరమాత్మయే ప్రతి జీవునిలో ఆత్యంతికమైనదిగా (శాశ్వతమైనదిగా) వేదార్థములచే చెప్పబడు వాస్తవము, సహజము అయిన పరమాత్మయే బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఇంద్రుడు, యముడు, సూర్యుడు, చంద్రుడు, సురులు, అసురులు, మనుష్యులు, పిశాచములు, స్త్రీలు, పశువులు, స్థావరములు, బ్రహ్మమును ఉపాసిస్తున్న బ్రాహ్మణులు అయి వేరు వేరు రూపములుగా ప్రకటితమౌతున్నాడు. ఇన్ని రూపములు తనవే అయినట్టి తత్త్వమే పరమాత్మ.

ఆత్మచైతన్యమే నీవు, **తత్ త్వమసి** అన్న మహావాక్యము దేనిని ప్రతిపాదిస్తున్నదో అదియే జ్ఞానము. రజ్జుసర్పభ్రాంతి వలె అద్వితీయము, సర్వములోనూ పూదండలోని దారము వలె సర్వము తన యందు కలిగి సర్వమయమైన బ్రహ్మం పట్ల భేదములను కల్పించి వాటికి అర్థపరమార్థములను కల్పించడమే అజ్ఞానము. ఆత్మగా ఈ సృష్టిని దర్శించి, తానే జగదానందస్వరూపుడై ఆనందించడమే సుఖము. ఈ దృశ్యము ఎవరో కల్పించారు అని అంతరంగంలో స్వకీయకల్పనలు చేసుకొని భావావేశాన్ని పొందటమే దుఃఖము. సత్ (సర్వదా ఉన్నది) వస్తువుతో సర్వదా సంసర్గము కలిగి ఉండడమే స్వర్గము. అసత్ సంసర్గముతో (కలయికతో) ఏర్పడిన స్థితి నరకమని తెలుపబడింది.

నేను జన్మ, కర్మ, మరణముల చేత బద్ధుడను, అనాది అయిన అవిద్యావాసనల చేత దేహముతో జన్మిస్తున్నానని సంసారావరణ సంకల్పములు, కర్తృత్వాది అహంకారసంకల్పములు, కామసంకల్పముతో దేవమనుష్యులను ఉపాసించటం,

యోగము ఆత్మానుభవమునకు కాక, యోగినని చెప్పుకొనువానికి యమాది అష్టాంగయోగము కూడా బంధముగానే చెప్పబడింది. సంకల్పము వలన కలిగేది బంధము. సంకల్పములను క్షయింపజేసుకోవడమే మోక్షము. సర్వశరీరములలో వేంచేసి ఉన్న చైతన్యబ్రహ్మమే గురవు. ఆయనే ఉపాసించవలసిన వాడు. పరబ్రహ్మము, ప్రపంచము వేరుకాదని ఆత్మతత్త్వాన్ని హృదయస్థం చేసుకొన్నవాడే శిష్యుడు అని శిష్యలక్షణాన్ని తెలియజేయబడింది.

అందరి యొక్క అంతరమున (లోపల) ఉన్నవాడను నేనే అని తెలుసుకున్నవాడే విద్వాంసుడు. నేనే కర్తను, నావలనే ఇవ్వన్నీ జరుగుతున్నాయన్న భావనలతో జీవించువాడు మూఢుడు. తీవ్రమైన కోరికలతో, అపేక్షలతో లౌకికవిషయములను సిద్ధింపజేసుకోవటానికి తపములు ఆచరించి, తన తపస్సు చేత అంతరాత్మకు సంతాపమును కలిగించువాడు అసురుడు. బ్రహ్మ సత్యము, జగత్తు మిథ్య అను ఆత్మజ్ఞానాగ్నిలో ఆశించడమను బీజమును దగ్ధము చేయడమే తపస్సు. తపనయే తపస్సు. ప్రాణమునకు, ఇంద్రియములకు, అంతఃకరణ చతుష్టయమునకు, త్రిగుణములకు ఆవల సర్వదా ప్రకాశమై, సచ్చిదానందమై వెలుగొందుతున్నదే పరమపదము. దేనిని గ్రహించాలి ? దేనిని గ్రహించకూడదు ? వేదాంతశాస్త్రము ప్రతిపాదిస్తున్న **తత్ త్వమసి** అన్న మహావాక్యజ్ఞానమును మననము చేస్తూ తదర్థాన్ని హృదయము నందు నిలిపి, దృష్టిని పవిత్రం చేసుకున్న వాడే సన్న్యాసి.

ఈ విధంగా నిరాలంబోపనిషత్ ప్రతిపాదిస్తున్న పరమసత్యవస్తునిర్వచనాన్ని గురుముకతః విని హృదయస్థం చేసుకున్నవాడు జనన, మరణ చక్రంలో ప్రవేశించక పునరావృత్తి దోషము స్పృశించని నిరాలంబస్థానమును పొందుతారు అని ఫలశ్రుతితో ఈ ఉపనిషత్తు సమాప్తి అవుతుంది.

స్వస్తి

# నిరాలంబోపనిషత్

శ్లో. యత్రాలంబాలంబిభావో విద్యతే న కదాచన ।
జ్ఞవిజ్ఞసమ్యగ్జ్ఞాలంబం నిరాలంబం హరిం భజే॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ నిరాలంబోపనిషత్ ప్రారంభః**

ఓం నమః శివాయ గురవే సచ్చిదానంద మూర్తయే ।
నిష్ప్రపంచాయ శాంతాయ నిరాలంబాయ తేజసే ॥

నిరాలంబం సమాశ్రిత్య సాలంబం విజహాతి యః ।
స సన్యాసీ చ యోగీ చ కైవల్యం పదమశ్నుతే ।
ఏషమజ్ఞానజంతూనాం సమస్తారిష్టశాంతయే ।
యద్యద్బోద్ధవ్యమఖిలం తదాశంక్య బ్రవీమ్యహమ్ ॥

కిం బ్రహ్మ । క ఈశ్వరః । కో జీవః । కా ప్రకృతిః ।
కః పరమాత్మా । కో బ్రహ్మా । కో విష్ణుః । కో రుద్రః ।
క ఇంద్రః । కః శమనః । కః సూర్యః । కశ్చంద్రః ।
కే సురాః । కే అసురాః । కే పిశాచాః । కే మనుష్యాః ।
కాః స్త్రియః । కే పశ్వాదయః । కిం స్థావరం ।
కే బ్రాహ్మణాదయః । కా జాతిః । కిం కర్మ । కిమకర్మ ।
కిం జ్ఞానం । కిమజ్ఞానం । కిం సుఖం । కిం దుఃఖం ।

కః స్వర్గః । కో నరకః । కో బంధః । కో మోక్షః ।
క ఉపాస్యః । కః శిష్యః । కో విద్వాన్ । కో మూఢః ।
కిమాసురం । కిం తపః । కిం పరమం పదం ।
కిం గ్రాహ్యం । కిమగ్రాహ్యం । కః సన్న్యాసీత్యాశంక్యాహ
బ్రహ్మేతి । స హోవాచ మహదహంకారపృథివ్యప్తేజోవాయ్వాకాశత్వేన
బృహద్రూపేణాండకోశేన కర్మజ్ఞానార్థరూపతయా
భాసమానమద్వితీయమఖిలోపాధివినిర్ముక్తం
తత్సకలశక్త్యుపబృంహితమనాద్యనంతం శుద్ధం శివం శాంతం
నిర్గుణమిత్యాదివాచ్యమనిర్వాచ్యం చైతన్యం బ్రహ్మ ॥

**ఈశ్వర ఇతి చ**

బ్రహ్మైవ స్వశక్తిం ప్రకృత్యభిధేయామాశ్రిత్య
లోకాన్సృష్ట్వా ప్రవిశ్యాంతర్యామిత్వేన బ్రహ్మాదీనాం
బుద్ధీంద్రియనియంతృత్వాదీశ్వరః ॥

**జీవ ఇతి చ**

బ్రహ్మవిష్ణ్వీశానేంద్రాదీనాం నామరూపద్వారా
స్థూలోఽహమితి మిథ్యాధ్యాసవశాజ్జీవః । సోఽహమేకోఽపి
దేహారంభకభేదవశాద్బహుజీవః ।

**ప్రకృతిరితి చ**

బ్రహ్మణః సకాశాన్నానావిచిత్రజగన్నిర్మాణ
సామర్థ్యబుద్ధిరూపా బ్రహ్మశక్తిరేవ ప్రకృతిః ।
పరమాత్మేతి చ దేహాదేః పరతరత్వాద్బ్రహ్మైవ  పరమాత్మా
స బ్రహ్మ స విష్ణుః స ఇంద్రః స శమనః స సూర్యః

స చంద్రస్తే సురాస్తే అసురాస్తే పిశాచాస్తే మనుష్యాస్తాః
స్త్రియస్తే పశ్వాదయస్తత్స్థావరం తే బ్రాహ్మణాదయః ।
సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించన । జాతిరితి చ ।
న చర్మణో న రక్తస్య న మాంసస్య న చాస్థినః ।
న జాతిరాత్మనో జాతిర్వ్యవహారప్రకల్పితా । కర్మేతి చ
క్రియమాణేంద్రియైః కర్మణ్యహం కరోమీత్యధ్యాత్మనిష్ఠతయా
కృతం కర్మైవ కర్మ । అకర్మేతి చ కర్తృత్వభోక్తృత్వాద్యహంకారతయా
బంధరూపం జన్మాదికారణం నిత్యనైమిత్తికయాగవ్రతతపోదానాదిషు
ఫలాభిసంధానం యత్తదకర్మ । జ్ఞానమితి చ
దేహేంద్రియనిగ్రహసద్గురూపాసన శ్రవణ మనన
నిదిధ్యాసనైర్యద్యదృగ్దృశ్యస్వరూపం సర్వాంతరస్థం
సర్వసమం ఘటపటాదిపదార్థమివావికారం వికారేషు
చైతన్యం వినా కించిన్నాస్తీతి సాక్షాత్కారానుభవో జ్ఞానం ।
అజ్ఞానమితి చ రజ్జౌ సర్పభ్రాంతిరివాద్వితీయే సర్వానుస్యూతే
సర్వమయే బ్రహ్మణి దేవతిర్యఙ్నరస్థావరస్త్రీపురుషవర్ణాశ్రమ
బంధమోక్షోపాధినానాత్మభేదకల్పిత జ్ఞానమజ్ఞానం ।
సుఖమితి చ సచ్చిదానందస్వరూపం జ్ఞాత్వానందరూపా
యా స్థితిః సైవ సుఖం । దుఃఖమితి అనాత్మరూపః
విషయసంకల్ప ఏవ దుఃఖం । స్వర్గ ఇతి చ సత్సంసర్గః
స్వర్గః । నరక ఇతి చ అసత్సంసారవిషయజనసంసర్గ ఏవ
నరకః । బంధ ఇతి చ అనాద్యవిద్యావాసనయా జాతోఽహమిత్యాదిసంకల్పో
బంధః । పితృమాతృసహోదర దారాపత్యగృహారామక్షేత్రమమతా
సంసారావరణ సంకల్పో బంధః । కర్తృత్వాద్యహంకార సంకల్పో

బంధః । అణిమాద్యష్టైశ్వర్యాశాసిద్ధసంకల్పోబంధః ।
దేవమనుష్యాద్యుపాసనా కామసంకల్పో బంధః ।
యమాద్యష్టాంగయోగసంకల్పో బంధః ।
వర్ణాశ్రమధర్మకర్మసంకల్పో బంధః ।
ఆజ్ఞాభయసంశయాత్మ గుణసంకల్పోబంధః ।
యాగవ్రత తపోదాన విధివిధానజ్ఞాన సంభవో బంధః ।
కేవలమోక్షాపేక్షాసంకల్పో బంధః । సంకల్పమాత్రసంభవో బంధః ।
మోక్ష ఇతి చ నిత్యానిత్యవస్తువిచారాదనిత్యసంసారసుఖదుఃఖవిషయ
సమస్తక్షేత్రమమతా బంధక్షయో మోక్షః ।
ఉపాస్య ఇతి చ సర్వశరీరస్థ చైతన్య బ్రహ్మప్రాపకో గురురుపాస్యః ।
శిష్య ఇతి చ విద్యాధ్వస్తప్రపంచావగాహిత జ్ఞానావశిష్టం
బ్రహ్మైవ శిష్యః । విద్వానితి చ సర్వాంతరస్థస్వసంవిద్రూపవిద్విద్వాన్ ।
మూఢ ఇతి చ కర్తృత్వాద్యహంకారభావారూఢో మూఢః ।
ఆసురమితి చ బ్రహ్మవిష్ణ్వీశానేంద్రాదీనామైశ్వర్యకామనయా
నిరశన జపాగ్నిహోత్రాదిష్వంతరాత్మానం సంతాపయతి
చాత్యుగ్ర రాగద్వేషవిహింసా దంభాద్యపేక్షితం తప ఆసురం ।
తప ఇతి చ బ్రహ్మ సత్యం జగన్మిథ్యేత్యపరోక్షజ్ఞానాగ్నినా
బ్రహ్మాద్యైశ్వర్యాశా సిద్ధసంకల్పబీజసంతాపం తపః । పరమం
పదమితి చ ప్రాణేంద్రియాద్యంతః కరణ గుణాదేః పరతరం
సచ్చిదానందమయం నిత్యముక్త బ్రహ్మస్థానం పరమం పదం ।
గ్రాహ్యమితి చ దేశకాలవస్తుపరిచ్ఛేదరాహిత్య చిన్మాత్రస్వరూపం గ్రాహ్యం ।
అగ్రాహ్యమితి చ స్వస్వరూప వ్యతిరిక్త మాయామయ
బుద్ధీంద్రియగోచర జగత్సత్యత్వచింతనమగ్రాహ్యం ।

సన్యాసీతి చ సర్వధర్మాన్పరిత్యజ్య నిర్మమో నిరహంకారో భూత్వా బ్రహ్మేష్టం శరణముపగమ్య తత్త్వమసి అహం బ్రహ్మాస్మి సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించనేత్యాది మహావాక్యార్థానుభవజ్ఞానాద్బ్రహ్మైవాహమస్మీతి నిశ్చిత్య నిర్వికల్పసమాధినా స్వతంత్రో యతిశ్చరతి స సంన్యాసీ స ముక్తః స పూజ్యః స యోగీ స పరమహంసః సోఽవధూతః స బ్రాహ్మణ ఇతి । ఇదం నిరాలంబోపనిషదం యోఽధీతే గుర్వనుగ్రహతః సోఽగ్నిపూతో భవతి స వాయుపూతో భవతి న స పునరావర్తతే న స పునరావర్తతే పునర్నాభిజాయతే పునర్నాభిజాయత ఇత్యుపనిషత్తు ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి నిరాలంబోపనిషత్సమాప్తః**